కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

భీమారం, జనవరి 14 : మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోని కొత్తపల్లిలో పొలాల్లో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరంపై పోలీసులు ఆదివారం సాయంత్రం దాడి చేశారు. కొత్తపల్లి-గంగారం రోడ్డుకు సమీపంలో కోడి పందెలు నిర్వహిస్తున్నారని పోలీసులు సమాచారం తెలుసుకుని దాడి నిర్వహించగా ఇద్దరు పట్టుబడ్డట్లు ఎస్ఐ రాజావర్ధన్ తెలిపారు. కొత్తపల్లికి చెందిన చింతం బాపు, ఆకుదారి శ్రీనివాస్ పట్టుపడగా వారి వద్ద రూ.1500లతో పాటు వేటకు ఉపయోగించిన కత్తులు, కోళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరి కొంత మంది పరారీలో ఉన్నారని చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మాజీ వైస్ ఎంపీపీపై చీటింగ్ కేసు

హాజీపూర్, జనవరి 14 : మండలంలోని మాజీ వైస్ ఎంపీపీపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు హాజీపూర్ ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రాపల్లిలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా ఉద్యోగం పెట్టిస్తానని మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ 2016లో గ్రామానికి చెందిన రాచర్ల రాజేశ్ వర్మ వద్ద రూ.2 లక్షలు తీసుకున్నాడని తెలిపారు. ఉద్యోగం ఇప్పించాలని, లేదంటే డబ్బులివ్వాలని అడుగగా రూ.1.50 లక్షలు ఇచ్చి మిగతా 50 వేల రూపాయలు ఇవ్వలేదని తెలిపారు. అడిగితే ఇవ్వను అని బెదిరిస్తున్నాడని రాచర్ల రాజేశ్ వర్మ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు చీటింగ్ కేసు నమోదు చేసినట్లు హాజీపూర్ ఎస్ఐ తెలిపారు.

అక్షింతలు పంపిణీ

సీసీసీ నస్పూర్, జనవరి 14: సీసీసీ నస్పూర్ నాగార్జునకాలనీలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను సింగరేణి కార్మిక కుటుంబాలకు పంపిణీ చేశారు. నాగార్జునకాలనీలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కాలనీల్లో శ్రీరాముడి పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల్లో గల కార్మిక కుటుంబాలకు అయోధ్య శ్రీరాముడి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు ప్రదీప్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు నీలం సదయ్య, వెంగల కుమారస్వామి, రామిడి మహేందర్‌రెడ్డి, కొలిపాక రమేశ్, అనిల్, శ్రీనివాస్, వేల్పుల కుమార్, రాజు, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్

హాజీపూర్, జనవరి 14 : మండలంలోని సబ్బెపల్లిలో ఈ నెల 11న జరిగిన దొంగతనం కేసులో ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు హాజీపూర్ ఎస్ఐ నరేశ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 11న గుండ ఐలయ్య ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లి తిరిగి వచ్చి చూసే సరికి తాళం పగులకొట్టి ఉందని, ఇంట్లోకి వెళ్లి చూసే సరికి ఇంట్లో ఉన్న నగదు, బంగారు చైను, వెండి పట్టీలు ఎత్తుకెళ్లారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫింగర్ ప్రింట్స్ ఆధారంగా కాల్వ శ్రీరాంపూర్‌కు చెందిన జెట్టి పాట పవన్‌ను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇద్దరి బైండోవర్

మండలంలో కోడి పందేలు నిర్వహించకుండా ఉండేందుకు పెద్దంపేటకు చెందిన తనుగుల రమేశ్, టీకన్నపల్లెకు చెందిన గంగాధరి తిరుపతిని ముందస్తుగా హాజీపూర్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక్కొక్కరికీ రూ.లక్ష పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసినట్లు తెలిపారు.

PUBLIC NOTICE

Public in general are hereby notified that my client Smt SURAM VYSHNAVI, W/O OMPRAKASH SURAM, R/o.H.No.8-98, Club Road, Luxettipet Dist Mancherial has acquired H.No.11-144/1 constructed in Land admeasuring 242 situated at Luxettipet and Municipality Dist Mancherial through Registered Sale Deed bearing Doc. No 1301/2012 Dated: 16-06-2012 Regd before SRO, Luxettipet from Smt Bandari Rama, W/o Satyanarayana. Earlier to that Smt Bandari Rama W/o. Satyanarayana has purchased the same through Regd. Sale deed No. 149/2009 dated 11-02-2009, Regd before SRO, Luxettipet from SRI NADIMETLA RAJANNA S/O ISTARI & SRI NASPURI SATHAIAH,S/o. NARAYANA. It is reported that the original of said link Regd. Sale deed No.149/2009, dated 11-02-2009 Regd before SRO, Luxettipet is misplaced and the same is not traced out. My client is intending to obtain loan from Bank by offering the above said property as security for the loan by depositing the said link document along with other original documents with the Bank.

Therefore General Public are hereby informed that if anybody has got any claim of right over the said above link Regd. Sale deed No. 149/2009 dated 11-02-2009, Regd before SRO. Luxettipet or the subject property mentioned above may submit their objections within 7 (Seven) days to the under signed with documentary proof. After Seven (7) days my client will create charge with Bank by mortgaging the above property.

Sd/ **P. SANJAY KUMAR JAIN,** Advocate
Opp:Laxmi Taikies, MANCHERIAL, Cell: 9849477424

వైభవంగా భోగి

• భోగి మంటలు, ముగ్గులు వేసి వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

మంచిర్యాల అర్బన్ : భోగి మంటల చుట్టూ నృత్యం చేస్తున్న పట్టణవాసులు

చెన్నూర్ టౌన్, జనవరి 14 : సంక్రాంతి పండుగ సంబురాలు మొదలయ్యాయి. మూడు రోజుల ముచ్చటైన వేడుక మొదటి రోజు భోగితో మొదలు కాగా, శుక్రవారం కనుమ పండుగ నిర్వహించేందుకు పల్లె, పట్నం సిద్ధమైంది. సోమవారం సంక్రాంతి. సకల సౌభాగ్యాల పండుగ. సూర్యుడు దక్షిణాయణం చాలించి, ఉత్తరాయణంలోకి ప్రవేశించే రోజును మకర సంక్రాంతిగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. దీనికి ముందు రోజు భోగితో మూడు రోజుల వేడుక మొదలైంది. ఆదివారం జిల్లా వ్యాప్తంగా భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే భోగి మంటలు వేశారు. అనంతరం ముగ్గులు వేసి భోగి వేడుకలు నిర్వహించారు. చెన్నూర్‌లో జగన్నాథాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, స్వామిని దర్శించుకున్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, జనవరి14: దండేపల్లి మండల కేంద్రం తో పాటు మాదాపూర్‌లో ఆదివారం భోగి సంబురాలను ఘనంగా నిర్వహించారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల ఏసీసీ, జనవరి 14 : మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి వేడుకల్లో భాగంగా తొలి రోజు భోగి వేడుకలు జిల్లా కేంద్రంలో ఆదివారం పట్టణ వాసులు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వెలిగించి వాటి చుట్టూ తిరిగి డీజే పాటలతో ఆటలతో సందడి చేశారు.

పలు మండలాల్లో ఘనంగా వేడుకలు..

వేమనపల్లి/కోటపల్లి/చెన్నూర్ రూరల్/భీమారం, జనవరి 14 : పలు మండలాల్లో భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

దండేపల్లి : మేదరిపేటలో భోగి మంటలు వేసి వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

స్వచ్ఛమైన తాగునీరందించడమే లక్ష్యం

• ఎమ్మెల్యే కే ప్రేంసాగర్‌రావు

సీసీసీ నస్పూర్ : నల్లానీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాలటౌన్, జనవరి 14: మంచిర్యాల పట్టణ వాసులకు ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కే ప్రేంసాగర్‌రావు అన్నారు. ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీరందించే కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. మంచిర్యాలలోని అశోక్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల, నస్పూర్ పట్టణాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. మున్సిపల్, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు నెల రోజుల పాటు శ్రమించారని, వారి కృషి ఫలితంగానే ప్రస్తుతం ప్రతిరోజూ తాగునీరందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఉదయం గంటసేపు, సాయంత్రం అరగంటపాటు తాగునీరు అందిస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరిట కోత విధించడాన్ని లేకుండా చేశానని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో 18 టీఎంసీలు ఉంటేనే గూడెం లిఫ్ట్ నుంచి సాగునీరు ఇస్తామని అధికారులు చెప్పగా అందుకు తాను ఒప్పుకోలేదని, ఇక్కడి రైతులకు సాగునీరు ఇచ్చాకే ఇతర ప్రాంతాలకు నీరు తీసుకువెళ్లాలని తెగేసి చెప్పడంతో ఇప్పుడు ఇక్కడి పంటలకు నీరందుతున్నదని చెప్పారు.

ఇంజినీర్లకు సన్మానం..



మంచిర్యాల టౌన్ : ఇంజినీరింగ్ అధికారులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మిషన్ భగీరథ నీటిని మంచిర్యాల పట్టణంలో రోజు అందించేందుకు నెలరోజుల పాటు శ్రమించిన మున్సిపల్, పబ్లిక్ హెల్త్ శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఘనంగా సన్మానించారు.సన్మానం అందుకున్న వారిలో అదనపు కలెక్టర్ మోతీలాల్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, ఇంజినీర్లలో పబ్లిక్ హెల్త్ ఈఈ గంగాధర్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ మధుసూదన్, మున్సిపల్ ఇంజినీర్ మధూకర్, ఏఈ రాజేందర్, పబ్లిక్ హెల్త్ ఏఈ అనిల్‌కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి సునీత, నల్ల పరిధిలోని 14,15 వార్డుల్లో మిషన్ భగీరథలో భాగంగా ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటి సరఫరా సిస్టంను ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, సింగరేణి కార్మిక కుటుంబాలకు రూ.73 కోట్లతో 7 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి సురక్షితమైన తాగునీరు సరఫరా చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో అర్హులందరికీ 6 గ్యారంటీ పథకాలు అందిస్తామని తెలిపారు. సింగరేణి స్థల నివాసులకు పట్టాలు పంపిణీ చేస్తామని, రిటైర్డ్ కార్మికులకు తెల్లరేషన్ కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి ప్రభావిత ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మధుసూదన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గంగాధర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్మిల్ల వేణు, కౌన్సిలర్లు ప్రకాశ్‌రెడ్డి, బండారి సంధ్యారాణి, సీపతి సుమతి, బండి పద్మ, మర్రి మొగిళి, బోయ మల్లయ్య, బెడికె లక్ష్మి, పూదరి కుమార్, చిడం మహేశ్, తెనుగు లావణ్య, గెల్లు రజిత, కోడూరి లహరి, తోట శ్రీనివాస్, దేవేందర్, మల్లేశ్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్, నాయకులు బండారి సుధాకర్, రాచకొండ వెంకటేశ్వర్‌రావు, సంపత్‌రెడ్డి, నరిగే నరేశ్, ఏనుగు రవీందర్‌రెడ్డి, తదితరులున్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

హాజీపూర్, జనవరి 14 : క్రీడల్లో గెలుపోటములు సహజంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. మండలంలో రాసమల్ల అశోక్ గౌడ్ స్మారకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలో గెలుపొందిన కర్నమామిడి జట్టుకు, రన్నరప్ జట్టుగా నిలిచిన వేంపల్లి జట్టుకు నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశోక్ గౌడ్ మృతి మండల వాసులకు తీరనిలోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్ కుటుంబ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట రవి, ఎంపీటీసీ ఒడ్డె బాలరాజు, నాయకులు పుస్కూరి శ్రీనివాస్ రావు, మల్రాజు రామారావు, దొమ్మటి సత్తయ్య, బొడ్డు శంకరయ్య, కర్ణమామిడి, వేంపల్లి గ్రామాల క్రీడాకారులున్నారు.

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం

గోదాదేవి కల్యాణాన్ని వీక్షిస్తున్న శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి దంపతులు

సీసీసీ నస్పూర్, జనవరి 14: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సీసీసీ నస్పూర్ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గోదా రంగనాథుల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు సముద్రాల లక్ష్మణాచార్యులు, వెంకటరమణా చార్యులు, నరేశాచార్యులు కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మండపాన్ని సుందరంగా అలంకరించారు. సింగరేణి శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి-రాధాకుమారి దంపతులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లికార్జునరావు, కాల్వ శ్రీనివాస్, వేణుగోపాల్, భూపాల్ రెడ్డి, సురపునేని శ్రీనివాస్, వీవీ రెడ్డి, మధు, తాళ్లపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ మర్రి మొగిలి, వికాస తరంగిణి సభ్యులు భాస్కర్‌రావు, లింగమూర్తి, భాగ్యలక్ష్మి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, జనవరి 14: పట్టణంలోని 31వ వార్డు హనుమాన్ మందిర్‌లో ఆదివారం గోదాదేవి రంగనాథ కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

భీమారంలో..

భీమారం, జనవరి 14 : మండలంలోని శ్రీ కోదండ రామాలయంలో గోదా దేవి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గోదాదేవి ప్రత్యేకతను ఆలయ ప్రధాన అర్చకుడు ప్రవీణ్ వివరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం చేశారు.

బెల్లంపల్లి : గోదాదేవి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలి

• జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు, కులస్తులు

కాసిపేట, జనవరి 14 : మున్నూరు కాపులందరూ ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం కాసిపేట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం మండల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 నూతన కాసిపేట మండల మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షుడు అగ్గి సత్తయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ మాట్లాడారు. మున్నూరు కాపు విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెళ్లికి పుస్తే మట్టెలు, వస్త్రాలు అందిస్తామన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ అధ్యక్షులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, మండల అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి తేంద్ర శ్యామ్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము సతీశ్, గౌరవాధ్యక్షుడు మడిపల్లి తిరుపతి, ఉస్కమల్ల గోపాల్, మచ్చ అశోక్, కోశాధికారి చింతల భీమయ్య, అధికార ప్రతినిధి పెద్దపల్లి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి కాసు సురేందర్, ప్రచార కార్యదర్శి సూరం సంపత్, అగ్గి శ్రీనివాస్, ఉప సర్పంచ్ పానగంటి అశోక్, అగ్గి వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, భారీగా మున్నూరు కాపు కులస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ

తాండూర్, జనవరి 14 : మండలంలోని బోయపల్లి గ్రామంలో ఆదివారం భీమదేవర జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. కొలావార్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోషయ్య ఆదేశాల మేరకు మహిళలు గ్రామంలో బోనాలు, నైవేద్యాలు, డప్పుచప్పుళ్లతో తరలివచ్చి జెండా ఎగుర వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు గోలిశెట్టి బాపు, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి రమేశ్, గౌరవ అధ్యక్షుడు ఎడ్ల బాపు, నాయకులు కమ్మరి చంద్రయ్య, ఎలిగేటి కనకయ్య, ఎలిగేటి భార్గవ్, పూజారి రాంబాబు, రెబ్బెన సాయా, దొడ్డి శివ, బోరె రాజశేఖర్, మానేపల్లి సంతోష్, ఊరడి నాగరాజు, భోగారపు కుమార్, ఈగం నాగరాజు, ఎలిగేటి నరేశ్, బోరె మహేశ్, ఈగం సాయి, ఎలిగేటి మల్లి కార్జున్, రెబ్బెన గణేశ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

తాండూర్: బోయపల్లిలో జెండా పండుగలో పాల్గొన్న ఆదివాసీలు

సంస్కృతీ సంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతీకలు

• లక్షెట్టిపేట సీఐ కృష్ణ

దండేపల్లి, జనవరి 14: ముగ్గుల పోటీలు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని లక్షెట్టిపేట సీఐ కృష్ణ అన్నారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో మాల మహానాడు యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఐ సర్కార్, ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి, నాయకులు ఆకుల రాజేందర్, కంది సతీశ్‌కుమార్, మాడ దయాకర్, దార శ్రీనివాస్, గుమ్మడి రవి, కిరణ్, దీపక్, రాజేందర్, మున్నీ, శేఖర్, రాకేశ్, రవి, స్వామి, సాగర్, చందు, ప్రదీప్, రఘు, న్యాయ నిర్ణేతలుగా రమేశ్, రాజు, వినోద్, సంపూర్ణ, హైదర్‌ఖాన్ వ్యవహరించారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

దండేపల్లి మండలంలోని నాగసముద్రం, చెల్కగూడ గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్‌రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, మహిళా నాయకులు నందుర్క సుగుణ, దివ్య, చిట్ల మంజుభార్గవి, బత్తుల శేఖర్, కిషన్, నరేశ్, సురేందర్, గుండం రాజలింగం, నలిమెల మహేశ్, పత్తిపాక సంతోష్, శ్రీనివాస్, నాని, ప్రశాంత్, కల్యాణ్, తదితరులు ఉన్నారు.

దొనబండ గ్రామంలో..

హాజీపూర్, జనవరి 14 : సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని దొనబండలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గ్రామానికి చెందిన 80 మందికి పైగా మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. విజేతలు రేవెల్లి నిహారిక, మేకల లహరి, గుడెల్లి అనూషకు బహుమతులను సర్పంచ్ జాడి సత్యం, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి, నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యాగౌడ్, రేవెల్లి ప్రసాద్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ : దొనబండ గ్రామంలో ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు

దండేపల్లి : తాళ్ల పేటలో బహుమతులు అందజేస్తున్న సీఐ, ఎస్ఐ

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, జనవరి 14: శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయినగర్‌లో, 9వ వార్డులో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఏజీపీ పద్మ, హెచ్ఎం సునంద వ్యవహరించి విజేతలకు బహుమతులు అందజేశారు. సేవా సమితి సభ్యురాళ్లు ఒజ్జల రమ, అడ్డగూరి శ్రీదేవి, నలుమాసు ఉమ, రాథోడ్ శ్రీవంతతో పాటు యూత్ సభ్యులు ఆయిల్ల విజయ్, దర్శనాల వంశీ, నవీన్, రవితేజ, జనార్దన్, ప్రవీణ్, గితేశ్, అఖిల్, భాను, అభిలాశ్, సిద్ధు, కోటేశ్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో రాణించాలి

క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న మాసాడి శ్రీదేవి, నాయకులు

తాండూర్, జనవరి 14 : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బోయపల్లి ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి అన్నారు. మండలంలోని బోయపల్లి గ్రామంలో మాసాడి విష్ణువర్ధన్ స్మారక క్రికెట్ పోటీలను ఆదివారం ఆమె స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడి గెలవాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తులు మన మధ్యలో లేకపోయిన వారిని మన మదిలో స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గెలుపొందిన విన్నర్ టీమ్‌కు నగదు బహుమతితో పాటు షీల్డ్‌లను నిర్వాహకులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ పోటీలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. బోయపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని టీమ్‌లు పోటీల్లో పాల్గొన్నట్లు నిర్వాహకులు మాసాడి కీర్తి వర్ధన్, శశివర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, సింగిల్‌విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి, నాయకులు మాసాడి నారాయణ, రవి యువకులు, విద్యార్థులు, క్రీడాకారులున్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 14 : కోటపల్లి మండలకేంద్రానికి చెందిన ఆలూరి సత్తయ్య స్మారకార్థం సర్వాయిపేట గ్రామం సమీపంలోని బండారి కుంటలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి ప్రారంభించారు. ఆలూరి సత్తయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కేవీ ప్రతాప్, క్రీడల నిర్వాహకులు ఆలూరి సంపత్, భూషణశర్మ, నీల మనోహర్, మారుపాక సుఖేందర్, తాళ్లబాపు, పసునూటి రాజు, బీ మల్లయ్య, బైస రాజన్న, కోమట్ల శ్రీకాంత్, కంకిశెట్టి మహేశ్ క్రీడాకారులున్నారు.

క్రికెట్ టోర్నీ విజేత కోటపల్లి

కోటపల్లి, జనవరి 14 : కోటపల్లి మండలంలోని సిర్సాలో గొడిశెల లచ్చిరెడ్డి, మొండవ్వ, బాలమ్మల స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కోటపల్లి జట్టు నిలిచింది. సిర్సా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఫైనల్‌కు కోటపల్లి-మల్లంపేట జట్లు చేరుకోగా హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో కోటపల్లి జట్టు విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన కోటపల్లి జట్టుకు రూ.25వేల నగదు, రెండవ స్థానంలో నిలిచిన మల్లంపేట జట్టుకు రూ.10వేల నగదు బహుమతి జ్ఞాపికలను నిర్వాహకులు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరిస్ కోటపల్లి రాజేశ్ ఎంపిక కాగా జ్ఞాపికలను అందజేశారు.

మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

నెన్నెల, జనవరి14: మండలంలోని కోనంపేటలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ ఆదివారం ప్రారంభించారు. కోనంపేటకు చెందిన కంకణాల వెంకన్న జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి రెడ్డి, వెంకన్న కుంపట సభ్యులు నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బాపు రెడ్డి, ప్రతాప్, సీతారం, రాఘవేందర్, శ్రీనివాస్, అంజీ, శంకర్, పలు గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

దేవాపూర్‌లో టోర్నీ ముగింపు..

కాసిపేట, జనవరి 14 : కాసిపేట మండలంలోని దేవాపూర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన రొడ్డ చిన్న రమేశ్ స్మారక మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. మొత్తం 20 జట్లు పాల్గొనగా విజేత జట్టు లంబాడీతండాకు రూ.5016, ట్రోఫీ, రెండవ స్థానంలో నిలిచిన రాంపూర్ జట్టుకు రూ.3016, ట్రోఫీని, మూడో స్థానం తిర్యాణికి రూ.1516, ట్రోఫీని ప్రజాప్రతినిధులు, నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మి, మడావి అనంతరావు, సర్పంచ్ ఆడె జంగు, పెంద్రం హన్మంతు, ఆదివాసీ నాయక్‌పోడ్ రాష్ట్ర ప్